మాట తప్పని నేత సీఎం జగన్

ఎమ్మెల్సీ కవురు శ్రీనివాస్, డీసీసీబీ ౖచైర్మన్ పీవీఎల్



శృంగవృక్షంలో ప్రజలకు సంక్షేమ పథకాలను వివరిస్తున్న డీసీసీబీ చైర్మన్ పీవీఎల్ నరసింహారాజు, పార్లమెంటరీ ఇంచార్జ్ గూడూరి ఉమాబాల, పాలకొల్లు నియోజకవర్గ ఇన్‌చార్జ్ గుడాల గోపి

పాలకోడేరు: ఇచ్చిన హామీలన్నీ అమలు చేసి, మాట తిప్పనినేతగా ముఖ్యమంత్రి జగన్‌మోహన్ రెడ్డి కీర్తి గడించారని ఎమ్మెల్సీ కవురు శ్రీనివాస్ స్పష్టం చేశారు.గడపగడపకు మన ప్రభుత్వం కార్య క్రమం కు మన ప్రభుత్వం కార్యక్రమం 200 వ రోజు సందర్భంగా శృంగవృక్షం బంటు మిల్లి సచివాలయం 3 పరిధిలో డీసీసీబీ చైర్మన్ పీవీఎల్ నరసింహారాజు ఆధ్వర్యంలో పర్యటించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్సీ శ్రీనివాస్ మాట్లాడుతూ ప్రజా సంక్షేమమే ధ్యేయంగా సీఎం జగన్‌మోహన్ రెడ్డి పాలన అందిస్తున్నారని తెలిపారు. బీసీలకు అమలు చేసిన నవరత్నాల పథకాలతో బెంబేలెత్తిన చంద్రబాబు బీసీ డిక్లరేషన్ అంటూ మాయ మాట లతో మళ్లీ మన ముందుకు వస్తున్నాడని, ఆ మాటలు నమ్మవద్దని ప్రజలకు విజ్ఞప్తి చేశారు. నర సాపురం పార్లమెంటరీ నియోజకవర్గ సమన్వయ కర్త గూడూరి ఉమాబాల, పాలకొల్లు నియోజకవర్గ ఇన్‌చార్జ్ గుడాల గోపిలు మాట్లాడుతూ జగనన్న ముఖ్యమంత్రి అయిన తర్వాత బీసీలకు అత్యంత ప్రాధాన్యత ఇచ్చారన్నారు. డీసీసీబీ చైర్మన్ పీవీఎల్ నరసింహారాజు మాట్లాడుతూ జగనన్న పాలనలో ప్రజలందరూ ఆనందంగా ఉన్నారన్నారు. జగనన్న మనందరి కోసం నాలుగున్నరేళ్లుగా బటన్‌లు నొక్కి సంక్షేమానికి, అభివృద్ధికి పెద్దపీట వేశారన్నారు. మరింత అభివృద్ధి, సంక్షేమం జరిగేందుకు జగన న్నకు రెండుసార్లు అందరూ బటన్ నొక్కి ఫ్యాన్ గుర్తుకు ఓటు వేయాలన్నారు. చంద్రబాబు, పవన్‌క ళ్యాణ్, మిగిలిన అన్ని పార్టీలు మాయ మాటలతో మీ ముందుకు వస్తారని, బంగారం, వెండి, కార్లు ఇస్తామని చెప్పే మాటలు నమ్మవద్దన్నారు. అన్ని పార్టీలు కలిసి కుట్ర, కుతంత్రాలతో వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డిని బలహీన పరచాలని చూస్తున్నా రన్నారు. దేవుడి దయ, ప్రజల దీవెనలు, సహకా రంతో రెండు నెలల్లో రాబోయేది జగనన్న ప్రభుత్వం అన్నారు. మరింత అభివృద్ధి, సంక్షేమం జరగాలంటే రెండు ఓట్లు ఫ్యాన్ గుర్తుకు వేసి ఎమ్మె ల్యేలుగా పీవీఎల్, ఎంపీగా గూడూరి ఉమాబాలను బలపర్చాలన్నారు. ముందుగా శృంగవృక్షం హై స్కూల్ వద్ద నుంచి పీవీఎల్‌కు కార్యకర్తలు ఘన స్వాగతం పలికారు. ఈ సందర్భంగా స్థానిక దుర్గమ్మ ఆలయంలో ప్రత్యేక పూజలు నిర్వహిం చి200 రోజు సందర్భంగా కేక్ ని కట్ చేశారు. ఈ కార్యక్రమంలో ఎంపీపీ భూపతి రాజు చంటి రాజు, సర్పంచ్ జంగం సూరిబాబు, ఉండి ఏఎంసీ చైర్మన్ వైస్ చైర్మన్ లు బొక్కా వెంకటేశ్వరరావు, చేకూరి నరేంద్ర రాజు, పార్టీ మండల కన్వీనర్ కటిక శ్రీదేవి, ఉప సర్పంచ్ కలిదిండి ఆనందరాజు, గునుపూడి పాండురంగారావు, సాగిరాజు హరి వర్మ, వైస్ ఎంపీపీలు షోడదాసి నరేష్, ఆదాడ లక్ష్మి తులసి, ఏఎంసీ డైరెక్టర్ గుండు నాగేశ్వరరావు, గులి పల్లి అచ్చారావు పుప్పాల పండు,బుంగా రమణ బాబు, దుండి రవి,చాబత్తిన రవి, గునుపూడి శ్రీని వాస్, నూకల కుమార్, కొత్తపల్లి కాశీ విశ్వనాథరా జు, పెన్మత్స వెంకటరాజు, దెందుకూరి వెంకటరా జు, పాలా రాధాకృష్ణ, ఎంపీటీసీలు మల్లుల సూర్యకళ, భారతి, షేక్ పాపా సాహెబ్, పాలా జ్యోతి డాక్టర్ డి .ఆర్ స్వర్ణలత, పెన్మత్స శ్రీనివాస రాజు, చెల్లబోయిన పాపారావు దుండి అశోక్ బాబు బొక్కా రాంబాబు గెడ్డం జోషి, పెనుమాల రిచి, జాలే సునీత, నాయకులు కార్యకర్తలు వలంటీర్లు అధికారులు పాల్గొన్నారు.

క్లుప్తంగా

ఎంజీఎన్ఆర్ఇజీఎస్ పథకంలో రూ. 5 కోట్లు మంజూరు



గ్రంధి శ్రీనివాస్

భీమవరం: భీమవరం నియోజకవర్గంలోని వీరవాసరం, భీమ వరం మండలాల్లోని గ్రామాల్లో వివిధ అభి వృద్ధి పనులు చేపట్ట డానికి ఎంజీఎన్ఆర్ఇ జీఎస్ పథకంలో సుమారు రూ.5కోట్లు నిధులు ప్రభుత్వం మంజూరు చేసిందని ప్రభుత్వ విప్, భీమవరం ఎమ్మెల్యే గ్రంధి శ్రీనివాస్ చెప్పారు. వీరవాసరం మండలంలోని కొణితివాడ గ్రామానికి రూ.80 లక్షలు, వడ్డిగూడెం గ్రామా నికి రూ. 80 లక్షలు, మెంటేపూడి గ్రామానికి రూ. 30 లక్షలు, బొబ్బనపల్లిగ్రామానికి రూ. 40 లక్షలు మంజూరయ్యాయన్నారు. అలాగే భీమవరం మండలంలోని దిరుసుమర్రు గ్రామానికి రూ. 3.80 లక్షలు, యనమదుర్రు గ్రామానికి రూ. 30 లక్షలు, తోకతిప్ప గ్రామా నికి రూ. 40 లక్షలు, గొల్లవానితిప్ప గ్రామానికి రూ. 40 లక్షలు, కొమరాడగ్రామానికి రూ. 80 లక్షలు మంజూరైనట్లు శ్రీనివాస్ వివరించారు.

ఎన్నికల నిర్వహణలో సెక్టార్ అధికారుల పాత్ర కీలకం

ఉండి: ఎన్నికల నిర్వహణలో సెక్టార్ అధి కారులు బాధ్యత కీలకమైందని, ప్రతి అంశాన్ని క్షుణ్ణంగా అవగాహన చేసుకుని ఎన్నికలను విజయవంతంగా నిర్వహించడానికి కృషి చేయాలని జేసీ ఎస్.రామ్‌సుందర్‌రెడ్డి అన్నారు. త్వరలో జరగబోయే సార్వత్రిక ఎన్నికల దృష్ట్యా బుధవారం ఉండి ఎంపీడీవో కార్యాలయంలో నియోజకవర్గ సెక్టార్ అధికారులు, పోలీసు అధికారులకు జేసీ శిక్షణా కార్యక్రమాన్ని నిర్వహిం చారు. ఎన్నికల నియమ నిబంధనలను క్షుణ్ణం గా తెలుసుకుని ఎన్నికలను ప్రశాంతంగా నిర్వ హించేందుకు కృషి చేయాలని సూచించారు. సెక్టార్ అధికారులు తమ పరిధిలోని పోలింగ్ స్టేషన్‌లను ఒకటికి రెండు సార్లు పరిశీలించుకుని సిద్ధంగా ఉండాలన్నారు. సెక్టార్ అధికారులు వారి పరిధిలో కొన్ని స్వతంత్ర నిర్ణయాలు తీసుకు నేందుకు వారికున్న మెజిస్ట్రేట్ పవర్స్ ఉపయోగ పడతాయని గుర్తు చేశారు. గత ఎన్నికల పరిస్థి తులను దృష్టిలో పెట్టుకుని ప్రతి విషయంలోను అప్రమత్తంగా ఉండాలని అధికారులకు దిశాని ర్దేశం చేశారు.

నేడు విద్యుత్ సరఫరాకు అంతరాయం

భీమవరం అర్బన్: భీమవరం మండలంలోని గొల్లవానితిప్ప విద్యుత్ ఉప కేంద్ర పరిధిలో నూత నంగా 33 కేవీ, 11 కేవీ లైన్లు ఏర్పాటు నిమిత్తం గురువారం పలు గ్రామాల్లో విద్యుత్ సరఫరా నిలిపివేస్తున్నామని ట్రాన్స్‌కో ఎగ్జిక్యూటివ్ ఇంజనీర్ పీర్ అహ్మద్‌ఖాన్ బుధవారం తెలిపారు రామాయ ణపురం గ్రామంలో ఉదయం 9 నుంచి సాయం త్రం 5 వరకు, గొల్లవానితిప్ప, గూట్లపాడు, కొత్త పూసలమర్రు, దొంగపిండి, తోకతిప్ప, బరువా నిపేట, లోసరి, నాగేంద్రపురం, దెయ్యాలతిప్ప, ఎల్‌వీఎన్ పురం, ఈలంపూడి, పల్లిపాలెం గ్రామా లతో పాటు దిరుసుమర్రు, లోసరి ఇండస్ట్రీయల్ లైన్లకు, 33 కేవీ సోలార్ లైన్లకు విద్యుత్ సరఫరా ఉదయం 9 నుంచి మధ్యాహ్నం ఒంటి గంట వరకు నిలిపివేస్తున్నామని విద్యుత్ వినియోగదారులు సహకరించాలని కోరారు.

విద్యతోనే ఉన్నతి



సమావేశంలో మాట్లాడుతున్న సీడీపీఓ లక్ష్మీకాంతం

వీరవాసరం: విద్యతోనే బాలికల అభ్యున్నతి సాధ్యమని సీడీపీఓ లక్ష్మీకాంతం తెలిపారు. వీరవా సరం మండలంలోని అంగన్‌వాడీ కేంద్రాల్లో బుధ వారం భేటీ పడావో బేటి బచావో కార్యక్రమాల్ని నిర్వహించారు. ఈ కార్యక్రమంలో జయలక్ష్మి, పి నాగరత్నం, కనకమహాలక్ష్మి నాగేశ్వరరావు, అంగన్ వాడీ సిబ్బంది పాల్గొన్నారు.

సచివాలయ వ్యవస్థతో గ్రామ స్వరాజ్యం సాకారం

కాళ్ల: ముఖ్యమంత్రి వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డి ప్రవేశపెట్టిన సచివాలయ వ్యవస్థతో గాంధీజీ కలలు కన్న గ్రామ స్వరాజ్యం సాకారమైందని డీసీసీబీ చైర్మన్ పీవీఎల్ నరసింహరాజు, రాష్ట్ర క్షత్రియ కార్పొరేషన్ చైర్మన్ పాతపాటి శ్రీనివాస రాజులు తెలిపారు.కాళ్ల మండలం జక్కరం గ్రామంలో నూతనంగా నిర్మించిన సచివాలయ భవన ప్రారంభోత్సవ కార్యక్రమం బుధవారం జరిగింది. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథు లుగా విచ్చేసిన డీసీసీబీ చైర్మన్ పీవీఎల్ నరసిం హరాజు, క్షత్రియ కార్పొరేషన్ చైర్మన్ పాతపాటి శ్రీనివాసరాజు చేతుల మీదుగా నూతన సచివా లయ భవనాన్ని ప్రారంభించారు. ఈ సంద ర్భంగా వారు మాట్లాడుతూ పేద ప్రజల శ్రేయస్సు లక్ష్యంగా ముఖ్యమంత్రి జగన్‌మోహ న్‌రెడ్డి పరిపాలన సాగిస్తున్నారని కొనియా డారు. సచివాల యవ్యవస్థను తీసుకొచ్చి అన్ని శాఖల అధికారులను ప్రజలకు అందుబాటు లోకి తీసుకొచ్చి ప్రజలకు సేవ చేస్తున్నారని తెలి పారు. ఈ కార్యక్రమంలో గ్రామ సర్పంచ్ కూచి పూడి పద్మావతి, జెడ్పీటీసీ పశ్చిగోళ్ళ సోమేశ్వ రరావు, ఉపసర్పంచ్ కూచంపూడి లక్ష్మీపతి రాజు, ఎంపీటీసీ వేగేశ్నవిజయ, పాతపాటి వర్మ, వేగేశ్న సూర్యనారాయణరాజు, నంబూరి సతీష్, నాగరాజు, మహంకాళి రాజు, మోసాల అశోక్, సుందర్రావు, ఇన్‌చార్జ్ ఎంపీడీవో భాస్కరరావు, పంచాయతీ వార్డు మెంబర్లు, సచివాలయ, రెవిన్యూ అధికారులు పార్టీ నాయకులు కార్యకర్తలు పాల్గొన్నారు.



జక్కరంలో నూతన సచివాలయ భవన ప్రారంభోత్సవంలో పాల్గొన్న పీవీఎల్, శ్రీనివాసరాజు

జగనన్న పాలనలో గ్రామాల్లో మౌలిక వసతులు

కాళ్ల: ముఖ్యమంత్రి జగన్‌మోహన్‌రెడ్డి పాలనలో గ్రామాల్లో మౌలికవసతులు పూర్తిస్థాయిలో ఏర్పడుతు న్నాయని డీసీసీబీ చైర్మన్ పీవీఎల్ నరసింహారాజు తెలిపారు. కాళ్ల మండలం ఎల్ఎన్‌పురం దొడ్డనపూడి కోమటికుంట గ్రామాల్లో జలజీవన్ విషయం ద్వారా నూతనంగా నిర్మించిన ఓహెచ్ఎస్ఆర్‌లను బుధవారం పీవీఎల్ నరసింహారాజు ప్రారంభించారు. కాళ్ల మండలం ఎల్ఎన్ పురం, దొడ్డనపూడి గ్రామంలో రూ.70 లక్షలతో 60 వేల లీటర్ల సామర్థ్యం గల రెండు వాటర్ ట్యాంకులు, కోమటిగుంట గ్రామ పరిధిలో సూర్యారావుపేటలో రూ.38 లక్షలతో 40 వేల లీటర్ల సామర్థ్యం గల వాటర్ ట్యాంక్‌లను, పలు సీసీ రోడ్లను ఆయన ప్రారంభించారు. సర్పంచ్లు తానాంకి నాగరాజు, బోనం భాగ్యలక్ష్మి శివ కుమార్, ఎంపీటీసీలు సత్యనారాయణ, ఇర్రింకి జగన్, గుండా సాయి, చెన్నంశెట్టి దేవి వరప్రసాద్, ఆరేటి రంగా రావు, కొల్లి రామకృష్ణ, కొల్లి తారకం, పి శ్రీనివాస్, బి అప్పారావు, గోపి, మహిళలు తదితరులు పాల్గొన్నారు.

ఇరువర్గాలపై కేసులు నమోదు

ఉండి: మండలంలోని ఆరేడు గ్రామంలో ఒకరిపై ఒకరు దాడి చేసుకున్న ఘటనపై ఇరువర్గాలపై పోలీ సులు కేసులు నమోదు చేశారు.పోలీసులు తెలిపిన వివరాల ప్రకారం ఆరేడు అంబేడ్కర్ కాలనీకి చెందిన ఈదా విద్యాసాగర్ గతంలోని ఓ కేసులో కోర్టు వాయిదాలకు రావడం లేదని ఈ నెల 2వ తేదీ రాత్రి అదే గ్రామానికి చెందిన కాటం రవివర్మ, జీ భాగ్యరాజు, మార్త అనే వారు ఇంటిపైకి కేకలు వేసి తనను కొట్టారని విద్యాసాగర్ భార్య ఈదా రాజేశ్వరీ ఇచ్చిన ఫిర్యాదు మేరకు పోలీసులు కేసు నమోదు చేశారు.అదే విధంగా కోర్టు వాయిదాలకు ఎందుకు రావడం లేదం టూ అడిగేందుకు తనను, తన భర్త భాగ్యరాజ్‌ను ఈదా విద్యాసాగర్, ఈదా రాజేశ్వరి, ఈదా దీవెనకుమారి తిట్టి, కొట్టారన్నారు. గెడ్డం మార్త ఇచ్చిన ఫిర్యాదు మేరకు ఎస్సై లక్ష్మణ్ కేసు నమోదు చేసినట్లు తెలిపారు.

అదనపు కట్నం కోసం వేధింపులు

ఉండి: చెడు వ్యసనాలకు అలవాటు పడి అదనపు కట్నం కోసం వేధిస్తున్న భర్త, అతనికి సహకరిస్తున్న కుటుంబ సభ్యులపై బాధితురాలి ఫిర్యాదు మేరకు పోలీసులు కేసు నమోదు చేశారు. పోలీసులు తెలిపిన వివరాల ప్రకారం మండలంలోని చెరుకువాడ చినపే టకు చెందిన సుకన్యకు పాలకోడేరు మండలం విస్సా కోడేరుకు చెందిన వాగోలు రమేష్‌తో 2009లో వివా హమైంది. వారికి ఇద్దరు ఆడపిల్లలు ఉన్నారు.పెండ్లి సమయంలో రూ.5 లక్షల నగదు, 6 కాసుల బంగారం , రూ.50 వేలు ఆడపడుచు కట్నంగా ఇచ్చారు. అయితే గత రెండేళ్ల నుంచి చెడు వ్యసనాలకు అలవాటు పడిన రమేష్ తన భార్యను రూ.50 వేలు అధనంగా కట్నం తీసుకురావాలని వేధింపులకు గురి చేస్తున్నాడు. అత్త సుగుణ,ఆడపడుచు దేవాబత్తుల అరుణకుమారి తనను మానసికంగా వేధిస్తున్నట్లు బాధితురాలి ఫిర్యాదు చేసి నట్లు పోలీసులు తెలిపారు. ఆమె ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నట్లు ఏఎస్సై తెలిపారు.

ప్రతి ఒక్కరూ ఆరోగ్యాన్ని పరిరక్షించుకోవాలి

భీమవరం అర్బన్: ముఖ్యమంత్రి వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డి పేద ప్రజలకు సంపూర్ణ ఆరోగ్యాన్ని అందించేందుకు జగ నన్న ఆరోగ్య సురక్ష కార్యక్రమాన్ని నిర్వహిస్తున్నారని జిల్లా వైద్యాధికారి డా. ఉమామహేశ్వరరావు అన్నారు. భీమవరం మండలంలోని యనమదుర్రు గ్రామంలో బుధ వారం జగనన్న ఆరోగ్య సురక్ష ఫేజ్ -2 కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా జిల్లా వైద్యాధికారి డాక్టర్ ఉమామహేశ్వరరావు మాట్లాడుతూ ప్రస్తుత సమాజంలో పని ఒత్తిడిలో పడి చిన్నపాటి అనారోగ్య సమస్యలను నిర్లక్ష్యం చేస్తూ ప్రాణాలపై తెచ్చుకుంటున్నారన్నారు. ఆరో గ్యంగా ఉంటేనే ఏ పనైనా చేయవచ్చన్నారు. ముఖ్యమం త్రి వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డి వైద్య రంగంలో విప్లవాత్మక మార్పులు తీసుకువచ్చి ప్రతి ఒక్కరికి ఉచితంగా వైద్యాన్ని అందిస్తూ ఆరోగ్యాంధ్రప్రదేశ్‌గా మారుస్తున్నారన్నారు. జగనన్న ఆరోగ్య సురక్ష శిబిరాలను ప్రజలు సద్వి నియోగం చేసుకోవాలన్నారు. వైద్యులు ఎస్‌జీఎస్ రాజేష్ రెడ్డి, డాక్టర్ కె. దివ్యశ్రీ, వైద్యాధికారి దయామణి , డాక్టర్ ఈశ్వర చంద్ర రోగులను పరీరించారు. ఈ కార్యక్రమంలో సర్పంచ్ బూరబత్తులు రామ్మూర్తి, ఉప సర్పంచ్ తిరుమల విజయరామ్, మండల కోఆప్షన్ సభ్యుడు బద్దా శాంతా రామ్, హెల్త్ అసిస్టెంట్లు, ఏఎన్ఎం, వైద్య సిబ్బంది తదిత రులు పాల్గొన్నారు.



యనమదుర్రులో వైద్యులకు సూచనలు చేస్తున్న జిల్లా వైద్యాధికారి డాక్టర్ ఉమామహేశ్వరరావు

ఆరోగ్య సురక్షతో ప్రజలకు మేలు

కాళ్ల:జగనన్న ఆరోగ్య సురక్షతో ప్రజలకు ఎంతో మేలు జరుగుతుందని జువ్వలపాలెం వైఎస్సార్ సీపీ నాయకులు తెలిపారు. జువ్వలపాలెం గ్రామంలో బుధవారం జగనన్న ఆరోగ్య సురక్ష కార్యక్రమాన్ని నిర్వహించారు. ఉచిత పరీక్షలు నిర్వహించి మందులు అందజేశారు. ఈ సంద ర్భంగా వారు మాట్లాడుతూ జగనన్న ఆరోగ్య సురక్ష కార్య క్రమాన్ని ప్రజలు సద్వినియోగం చేసుకోవాలన్నారు. ఈ కార్యక్రమంలో జవ్వలపాలెం గ్రామ ఉపసర్పంచ్ కటారి లక్ష్మీపతి రాజు, ఎంపీటీసీలు మీసాల శ్రీనివాస్, గుర్రం బెనహర్, పార్టీ నాయకులు రుద్దరాజు రామకృష్ణంరాజు, గోకరాజు వినోద్ రాజు, వైద్యులు, వైద్య సిబ్బంది, సచివా లయ ఉద్యోగులు, పార్టీ నాయకులు పాల్గొన్నారు.

అన్ని వర్గాల ప్రజల సంక్షేమమే ధ్యేయం

ఆకివీడు: అన్ని వర్గాల సంక్షేమమే రాష్ట్ర ప్రభుత్వ ధ్యేయమని ఎంపీపీ కఠారి జయలక్ష్మి చెప్పారు. డీసీసీబీ చైర్మన్ పీవీఎల్.నర్సింహరాజు ఆదేశాల మేరకు మండలం లోని పెదకాపవరం గ్రామంలో గ్రామ పార్టీ అధ్యక్షుడు కఠారి రామకృష్ణ(రాము) ఆధ్వర్యంలో గడప గడపకూ మన ప్రభుత్వం కార్యక్రమాన్ని బుధవారం నిర్వహిం చారు. ఈ సందర్భంగా ఎంపీపీ జయలక్ష్మి మాట్లాడుతూ ప్రజలు ఆనందంగా జీవించినప్పుడే రాష్ట్రం సంతోషంగా ఉంటుందన్నారు. ఈ కార్యక్రమంలో వైఎస్సార్ సీపీ నాయకులు పాత పాటి శ్రీనివాస రాజు, గ్రామ సర్పంచ్ ఊసల బేబీ స్వేతు, రూరల్ బ్యాం క్ డైరెక్టర్ మండలంక జాన్ వెస్లీ తదితరులు పాల్గొన్నారు.



పెదకాపవరం గ్రామంలో గడప గడపకూ మన ప్రభుత్వం కార్యక్రమంలో పాల్గొన్న ఎంపీపీ, తదితరులు

రక్తదానం చేసి ప్రాణదాతలు కావాలి

భీమవరం: విద్యార్థులు రక్తదానం చేసి ప్రాణదాతలుగా నిలవాలని భీమవరం డీఎన్నార్ కళాశాల కార్యదర్శి గాదిరాజు సత్యనారాయణరాజు(బాబు), ఉపా ధ్యక్షుడు గోకరాజు పాండు రంగరాజు విద్యార్థులకు పిలుపునిచ్చారు. బుధ వారం కళాశాల ఎన్ఎస్ఎస్ విద్యార్థులు నిర్వహించిన రక్తదాన శిబిరాన్ని ప్రారం భించిన సందర్భంగా మాట్లాడారు. విద్యార్థులు సామాజిక కార్యక్రమాల్లో చురు కుగా పాల్గొంటూ సమాజ సేవ ద్వారా పలువురికి స్ఫూర్తిదాయకంగా నిలవా లన్నారు. ఆశ్రమం ఆస్పత్రి సహకారంతో ప్రతి ఏటా రక్తదాన శిబిరం నిర్వహించి అనేక మంది ప్రాణదానానికి సహకరిస్తున్నట్లు చెప్పారు. ఆరోగ్య వంతమైన వ్యక్తులు రక్తదానం చేయడం వల్ల ఎటువంటి ఇబ్బందులు ఉండవన్నారు. అనం తరం రక్తదానం చేసిన 120 మంది విద్యార్థులకు పండ్లు పంపిణీ చేశారు.ఈ కార్య క్రమంలో కళాశాల అసిస్టెంట్ సెక్రటరీ కొత్తపల్లి శివరామరాజు, కళాశాల వైస్ ప్రిన్సిపల్ బీవీఎస్ వర్మ, కళాశాల జాయింట్ సెక్రటరీ కె రామకృషంరాజు, కె సత్యనారాయణ, ఎన్ఎస్ఎస్ ప్రోగ్రాం ఆఫీసర్ వి ప్రవీణ్ పాల్గొన్నారు.

ఘనంగా ప్రారంభమైన మహాశివరాత్రి మహోత్సవాలు

భీమవరం(ప్రకాశం చౌక్): పట్టణంలోని పంచారామక్షేత్రంలో మహాశివరాత్రి ఉత్సవాలు ఘనంగా ప్రారంభమయ్యాయి. గునుపూడి శ్రీఉమాసోమేశ్వర జనార్థన స్వామికి ప్రత్యేక పూజలు నిర్వహించారు. భక్తులు పెద్ద సంఖ్యలో తరలివచ్చి ప్రత్యేక క్యూలైన్లు ద్వారా స్వామి వారిని దర్శించుకున్నారు. పం చారామ క్షేత్రంలో జరుగుతున్న వార్షిక కల్యాణోత్సవాలను దేవదాయ శాఖ రిజనల్ డిప్యూటి కమిషనర్ ఎం. విజయరాజు బుధవారం పరిశీలించారు.